విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర, తెనాలి : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దోమల అభివృద్ధిని నివారించాలని తెనాలి అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి అన్నారు. నందులపేట అర్బన్ హెల్త్ సెంటర్ ఏరియాలోని లక్ష్మీనగర్‌కాలనీ, పినపాడు నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీటి నిల్వలను పరిశీలించి ఎబేట్ మందును పిచికారి చేయించారు. నీటి నిల్వల వలన దోమలు వృద్ధి చెందుతాయని, ప్రజల ఆరోగ్యానికి దోమలు ప్రథమ శత్రువులని అన్నారు. కార్యక్రమంలో దీపాల శ్రీనివాసరావు, నవీద్ రషీద్, నాగేంద్రం, ఆషాకార్యకర్త దేవమణి, మలేరియా పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర, తెనాలి : మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం కొత్తపేట, పాతగవర్నమెంట్ ఆసుపత్రిలో నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పేదప్రజలకు అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తుందని ఇది గుర్తించుకోవాల్సిన విషయమని చెప్పారు. విద్యారంగంలో అన్ని పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరచేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అహర్నిశలు నియోజకవర్గం అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఉద్యోగస్తులు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నా ఇంకా మెరుగు పరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని కార్మికులు, కర్షకులు, ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మన్నవలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

విశాలాంధ్ర- పొన్నూరు : పొన్నూరు మండలంలోని మన్న వ గ్రామంలో నేడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్య క్రమం నిర్వహి స్తున్నట్లు మండల ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి పథకాలపై ప్రజలకు వివరిస్తారన్నారు. కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో చీరాల వాసి మృతి

విశాలాంధ్ర- పొన్నూరు : పొన్నూరు పట్టణం శివారు చింతలపూడి జీబీసి రోడ్డుపై గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో చీరాల వాసి మృతి చెందాడు. పొన్నూరులోని బార్ అండ్ రెస్టారెంట్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్న కర్పూరపు హేమాంబరావు(53) (బుజ్జి)గా గుర్తించారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర- పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు ఇరిగేషన్ శాఖ ఏఈలు శిరీష, జానీ భాషాలతో సమీక్ష నిర్వహించారు. రబీ పంటలకు అలవల, శ్రీరంగా పురం ఛానల్ ద్వారా నీటి లభ్యతపై అధికారులతో చర్చించారు. రబీ పంటలకు నీరు అందించలేమని ప్రత్యామ్నాయంగా అపరాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు పేర్కొన్నారు. సమావేశంలో మండ్రు అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా

విశాలాంధ్ర- పెదకూరపాడు : మండల పరిధిలోని పరస గ్రామములో ఇసుక ట్రాక్టర్ పల్టీ కొట్టిన సంఘటన శుక్రవారం ఉదయం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమరావతి వైపు నుంచి అతివేగంతో వస్తున్న నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్ యూటర్న్‌లో మల్టీ కొట్టిందని తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం కలగలేదని స్థానికులు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఫల్టీ కొట్టిన ఇసుక ట్రాక్టర్‌ను తొలగించేందుకు స్థానికులు సహకరించారు.

రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన నారా లోకేష్

విశాలాంధ్ర- తాడేపల్లి : తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామానికి చెందిన ఈపూరి జ్ఞానమ్మ(65) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం చిర్రా వూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు ద్వారా తెలుసుకున్న నారా లోకేష్ వీరిశెట్టి శ్రీనివాసరావు ద్వారా ఆ కుటుంబానికి మట్టి ఖర్చులకి రూ.10వేలు అందించారు.

మాలదారులకు బిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సమాజ హితముతో పాటు కుటుంబాలు ఆధ్యాత్మికంగా బలపడేందుకు ప్రజలు దైవం కోసం ధ్యానం చేయటం శుభ పరిణామమని జై భీమ్‌రావు భరత్ పార్టీ (జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలి బైపాస్ రోడ్డులో వెన్నా అంజిరెడ్డిస్వామి గృహంలో వివిధ మాలదారులకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

చేనేత కార్మిక సంఘ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ముప్పాళ్ల, జేవీవీ సత్యనారాయణ

విశాలాంధ్ర-మంగళగిరి: జనవరి 21వ తేదీన మంగళగిరిలో జరుగు ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణ మూర్తిలు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభ మంగళగిరి పట్టణంలో జనవరి 21 తేదీన జరగనున్న సందర్భంగా మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్లో ఆహ్వాన కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్ట హేమ సుందర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడుపు కన్నయ్య, పిల్లల మర్రి నాగేశ్వరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు పామిశెట్టి గోవింద్, నీలూరి లక్ష్మయ్య, వస్త్ర విక్రయదారుల సంఘం కార్యదర్శి కాసుల రవి, చేనేత సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు కోదాటి నారాయణ, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గజవల్లి వెంకట కృష్ణ, బత్తూరి మోహన్ రావు, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల గిరి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు పముజుల హరి, కడప జిల్లా కార్యదర్శి ఓబయ్య, మంగళగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నంద, ఏఐటీయూసీ నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు చిన్ని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, చేనేత సంఘం నియోజవర్గ నాయకులు బండి నాగేంద్రరావు, గంజి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జనవరి 21వ తేదీన మంగళగిరిలో జరుగు చేనేత మహాసభను జయప్రదం చేయాలని, ఈ జనవరి 21వ లోపు అన్ని జిల్లాలలో జిల్లా మహాసభలు జరుపుకొని సభ్యత్వాలు పూర్తిచేసి ఈ రాష్ట్ర మహాసభకు తరలిరావాలని కోరారు. చేనేత కేంద్రమైన మంగళగిరిలో రాష్ట్ర మహాసభకు అన్ని జిల్లా మండల, కేంద్రాల నుంచి చేనేత నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో, అనుబంధ సంఘ నాయకులు పాల్గొని మంగళగిరిలో జరుగు ఈ మహాసభను జయప్రదం చేయాలని, మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న సిపిఐ పార్టీ, అనుబంధ కార్మిక సంఘాలు, చేనేత పరిశ్రమలకు సంబంధించి నటువంటి ప్రతి ఒక్కరూ సహకరించాలని, మాస్టర్ వివర్స్ వస్త్రవిక్రయదారులు చేనేత కార్మికులు అందరూ ఈ మహాసభల భాగస్వాములై ఈ మహాసభన జయప్రదం చేయాలని సిపిఐ నాయ కులు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ నాయకులు, పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యార్లగడ్డ వెంకటేశ్వ రరావు, జొన్నాదుల భారతి, జవ్వాది సాంబశివరావు, తుడిమెళ్ళ వెంకటయ్య, బందెల ఓబయ్య, ఉడత శ్రీనివాసరావు, జాలాది జాన్ బాబు, గుంటక సాంబిరెడ్డి, గోహార్ జానీ పాల్గొన్నారు.

ప్రతి పెన్షన్‌దారుడికి పెన్షన్ పెంచాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, చేనేత, గీత, మత్స్య కళాకారులకు ఇచ్చే పెన్షన్లను పెంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళగిరి నగరంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో డిశంబర్ నాటికి పెన్షన్‌ను రూ.3వేలు పెంచుతానని చెప్పిన మాటల మేరకు పెంచలేదని అన్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రస్తుతం రాజధానిలో ఇచ్చే రూ.2500 పెన్షన్‌ను రూ.5వేలు ఇస్తానన్న మాట మూటగానే మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. వృద్ధులకు ఇచ్చే పెన్షన్లు రూ.2750 కాకుండా రూ.6వేలు పెంచుతానని, విభిన్న ప్రతిభావంతులు వికలాంగులకు ఇస్తున్న పెన్షన్లు రూ.3వేల నుంచి రూ.7వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ సమస్యలుపై సీపీఐ పార్టీ మొదటి నుంచి పోరాడుతుందన్నారు. సీపీఐ పోరాటాల ఫలితంగా రూ.4లక్షలు చొప్పున 142 మంది బాధితుల కుటుంబాలకు ఇప్పించినట్లు చెప్పారు. రూ.20 వేలు లోపు వారికి రూ.906 కోట్ల రూపాయలు ఇప్పించడం జరిగిందని చెప్పారు. 10లక్షల లోపు బాధితులకు బాండ్లను సమోదు చేయించడం జరిగిందని, డిసెంబర్ 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో జరిగే సత్యాగ్రహ దీక్షలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళగిరిలో 5వ తేదీన అంబేద్కర్ విగ్రహం వద్ద జరగనున్న సత్యాగ్రహ దీక్షను కూడా జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్ పెంపుదలకు ప్రతి సచివాలయంలో వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, వికలాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను పెంచేలా ప్రతి ఒక్క పెన్షన్‌దారుడికి సచివాలయాలలో వ్యక్తిగత దరఖాస్తులను సీపీఐ పార్టీ తరుపున అందజేయించాలన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గ సచివాలయాలలో..జిల్లా కేంద్ర సచివాలయాలలో పెన్షన్‌దారుల కమిటీలు ఏర్పాటు చేసి ఇచ్చే పెన్షన్లను పెంచేలా అర్జీలను ప్రతి గ్రామ వార్డు నియోజకవర్గ, జిల్లా సచివాలయాలలో అందచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, తాడేపల్లి సహాయ కార్యదర్శి తుడిమెళ్ల వెంకటయ్య, జాలాది జాన్, చిన్ని సత్యనారాయణ, బాబు, ఉడత శ్రీనివాసరావు, జవ్వాది సాంబశివరావు, గుంటక సాంబిరెడ్డి, జొన్నాదుల భారతి, గోహార్ జానీ తదితరులు ఉన్నారు.

నీటి అవసరం తక్కువ ఉన్న పంటలను సాగు చేయాలి

మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీలో నీటి అవసరం తక్కువగా వున్న పంటలను సాగు చేసుకునేలా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో మంత్రి ధర్మాన ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలు, మార్కెటింగ్, త్రాగునీరు, ఇరిగేషన్, హౌసింగ్, ఉపాధి హామీ పథకం పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, విద్యా, ఆరోగ్యం, జగనన్న భూ హక్కు భూ రక్ష పథకం తదితర అంశాలపై చర్చించటం జరిగింది. అజెండా అంశాలకు సంబంధించి సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో త్రాగునీటి శుద్ధికి సంబంధించిన ఫిల్టర్ బెడ్ల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి శుద్ధికి నిధులు ఖర్చు చేస్తున్నా ఆశించిన స్థాయిలో నాణ్యమైన నీరు సరఫరా జరగటం లేదని, పూర్తి స్థాయిలో నీటి శుద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖలు ప్రతిపాదనలు అందిస్తే ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉన్న రోడ్లకు మరమ్మతుల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు ప్రతిపాదనలు అందిస్తే జిల్లా కలెక్టర్‌తో చర్చించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంత రావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌లో మురుగునీరు కలుస్తున్నం దున ఛానల్‌కు సమాంతరంగా పైపులైన్లు ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని గ్రామాలకు, పట్టణాలకు త్రాగునీటి సరఫరా చర్యలు తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ బ్యాంకులు కౌలు రైతులకు విరివిగా పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరు నగరం ఎక్స్ టెన్షన్ ఏరియాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంజనీర్లు ఎం బుక్ లు రికార్డు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ పేదలందరికి ఇళ్ళ పథకంలో రెండవ ఫేజ్ లో ఇళ్ళు మంజూరు చేయనున్న లే అవుట్లలోనూ మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు చేయాలని కోరారు.

సర్వైకల్ క్యాన్సర్..బ్రెస్ట్ క్యాన్సర్‌లపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని సెయింట్ జోసఫ్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమెన్ కాలేజీలో ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి హెచ్‌ఐవీ ఎయిడ్స్ రాకుండా మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థినీలకు, టీచర్స్‌కు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ రాజకుమారి మహిళలు హెచ్‌ఐవి ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..మహిళల్లో ఎక్కువగా వచ్చే సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్‌ల గురించి తెలియజేశారు. అలాగే హెచ్‌ఐవి ఎయిడ్స్ వచ్చిన తర్వాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర విషయాలు గురించి కూడా విద్యార్థినీ, టీచర్లకు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థినీలకు బ్యాడ్ టచ్ అండ్ గుడ్ టచ్ గురించి కూడా కూలంకూశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూపా రాణీ, గ్రేస్ ఇంద్ర, ప్రియదర్శిని, అత్తరున్నీసా, మోజెస్, సుచరిత, ప్రశాంతి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హిందూ ఫార్మశి కళాశాల నందు ఫార్మశి ప్రాక్టీస్ విభాగం, జాతీయ సేవా సంస్థ (ఎన్ఎస్ఎస్), ఎన్‌సీసీ విద్యార్థులు సంయుక్తంగా ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ర్యాలీని కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు జెండా ఊపి ప్రారంబించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం శుక్రవారం తెలిపారు. ఈ ర్యాలీలో కళాశాల వైస్ ప్రిన్సిప్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఎన్.హేమకుమారి, జె.శివజ్యోతి, డాక్టర్ ఎ.రాజేష్, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సీహెచ్.అజిత్‌బాబు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించిన డాక్టర్ షమ సుల్తాన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హోప్‌విన్ హాస్పిటల్స్, యువ నారిస్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ నందు విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆహారపు అలవాట్లు..స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు..పీసీఓఎస్ సమస్యలు గురించి..ఎనీమియా సమస్యలు రాకుండా స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎన్‌యూ ప్రిన్సిపల్ జాన్‌సన్, మలినేని ప్రిన్సిపల్ అప్పారావులు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తొలుత బుద్ధ యోగా కళాశాల నుంచి వచ్చిన మహిళలు ప్రత్యేక ఆసనాలు చేసి..ఆసనాలు వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాట తప్పిన సీఎం జగన్

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అగస్టీన్

విశాలాంధ్ర-అమరావతి : అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మహత్యలే శరణ్యమంటూ ఆర్థిక, మానసిక ఒత్తిళ్లకు గురవుతూ వలస విధానాన్ని అవలంబిస్తున్న తరుణంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భవించటంతో ఊపిరి బిల్చుకున్న అగ్రిగోల్డ్ బాధితులకు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్ అధికారంలో వచ్చిన వారం రోజులకే అగ్రిగోల్డ్ బాధితు లందరికీ డిపాజిట్లు చెల్లిస్తానని వాగ్దానం చేసి తీరా అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో సీపీఐ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులు ఉద్యమం ముందుకు సాగుతుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంటు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టిన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అమరావతిలో సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అగ్రిగోల్డ్ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి అసోసియేషన్ నాయకురాలు జగదీశ్వరి అధ్యక్షత వహించారు. ఆగస్టీన్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో వడ్డీతో సహా మీ డిపాజిట్లు చెల్లించేందుకు ప్రభుత్వపరంగా కృషి చేస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చకపోవడం సోచనీయమని ధ్వజమెత్తారు. ఈ నెల 4వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలలో సత్యాగ్రహ దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ఈ నెల 7వ తేదీ గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు అమరావతిలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొంటా రన్నారు. ఈ దీక్షలో రాష్ట్ర నాయకత్వంతో పాటు ఈ నియోజకవర్గంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరూ దీక్షకు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పెదకూరపాడు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సీపీఐ నియోజవర్గ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు, అసోసియేషన్ నాయకులు ప్రసాద్, జిల్లా నాయకులు షేక్ కరీముల్లా, రాఘవ, శ్రీనివాస్, శివ ప్రసాద్, లక్ష్మీనారాయణ, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

లోకేష్ సాయంతో తాగునీటి సరఫరా

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని 14వ వార్డు ముగ్గురోడ్డు కాలనీ నివాసితులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ ద్వారా శుక్రవారం తాగునీటిని సరఫరా చేయించారు. తాగునీటిని సరఫరా చేసే పైపులైన్లు మరమ్మత్తులకు గురికావడంతో ముగ్గురోడ్డు కాలనీ నివాసితులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్‌ను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్‌కు ముగ్గురోడ్డు కాలనీ నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

తాపీ వర్కర్స్ యూనియన్ బలోపేతానికి కృషి చేయండి

-గాజుల చెన్నయ్య

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక సీపీఐ కొమెరా వీరా స్వామి భవనంలో శుక్రవారం పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. గాజుల చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీన జరిగే సమావేశానికి విధిగా కార్మికులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. సభ్యత్వం ఉన్నవారికే యూనియన్ అందించే ప్రత్యేక పథకాలు వర్తిస్తాయన్నారు. సమావేశంలో చల్లా నాగేశ్వరరావు, బత్తిన వెంకటేశ్వర్లు, విష్ణుములకల అప్పారావు, బత్తిన శ్రీను, బత్తుల కోటేశ్వరరావు, వెంకటస్వామి, రామదాసు, షేక్ రంజాన్, పెద్ద శ్రీను, జానీ భాష, తిమ్మరాజు, పుల్లారావు, సుధాకర్, దాసి శ్రీను, జబ్బార్, కోటయ్య, దుర్గారావు, అంజి, సతీష్, అంకన్న, మల్లికార్జున, కోటేశ్వరరావు, విజయ్, బాలస్వామి, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణం 21వ వార్డు గాజులపాలెం సచివాలయంలో శుక్రవారం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును అధికారులు, వైసిపి శ్రేణులు ఆవిష్కరించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ షేక్ షర్మిల మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇచ్చి మహిళా పక్షపాతిగా పేరొందిన సీఎం జగన్మోహన్ రెడ్డికి మహిళా లోకం రుణపడి ఉంటామన్నారు. అందుకే మళ్ళీ జగనే కావాలని పేర్కొన్నారు. మున్సిపల్ ఆర్వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భాష్యం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భాష్యం విద్యాసంస్థలలో నిర్వహించిన జోనల్ స్థాయి క్విజ్ పోటీల్లో భాష్యం గుంటూరు అర్బన్-1 (మెయిన్ బ్రాంచ్) విద్యార్థులు ప్రథమ స్థానాన్ని, నరసరావుపేట జోన్వారు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను శుక్రవారం మెయిన్ క్యాంపస్లోలో ఛైర్మన్ రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గుంటూరు జెడ్ఓ తలశిల సాంబశివరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MUKTIPATI SAMUDRALA VENU GOPAL** (Old Name), S/o. MUKTHIPATI GOVINDA RAO, R/o. H.No.26-28-4, A.T. Agraharam, 1st Lane, Guntur - 522004, Guntur District, Andhra Pradesh, have changed my name to **MUKTHIPATI SAMUDRALA VENU GOPAL.** Hereafter my name is known as **MUKTHIPATI SAMUDRALA VENU GOPAL.**

పేరు మార్పు

నేను, గోగినేని రామమోహనరావు, తండ్రి: గోగినేని వెంకటేశ్వరరావు, నివాసం: 4-5-8/11/ఎ, నవభారత్‌నగర్, 1వ లైను, చంద్రమౌళీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా. తెలియజేయునది ఏమనగా నా పాస్‌పోర్టులో నా పేరు గోగినేని రామ్ మోహనరావు అని తప్పుగా నమోదు చేయబడినది, నా ఆధార్ కార్డు, పాన్ కార్డు ప్రకారం నా అసలు పేరు గోగినేని రామమోహనరావు. ఇక మీదట అన్ని ఆచరణాత్మక అవసరాలకోసం గోగినేని రామమోహనరావు ఉపయుక్తంగా వర్తించునని తెలియజేయడమైనది.

CHANGE OF NAME

I, **PARVIN SULTANA** (Old Name), W/o. MOHAMMED GHOUSE MOHIUDDIN, R/o. Flat No.104, Fortune Heights, Near Mahila Polytechnic College, Guntur, Guntur District - 522006, Andhra Pradesh, have changed my name to **MOHAMMED PARVEEN SULTHANA.** Hereafter my name is known as **MOHAMMED PARVEEN SULTHANA.**

UNITY Small Finance Bank
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్‌ఆఫీస్: బసంత్‌లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400 098

డిమాండ్ నోటీసు సెక్షన్ 13(2) కింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("నియమాలు") కింద యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు,చట్టంలోని నిబంధన3తో చదివే సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సంబంధిత నోటీసుల్లో పేర్కొన్నట్లు మొత్తం బకాయిలను సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ.. చట్టంలోని సెక్షన్13(2) కింద ఈ కింది రుణగ్రహీత(లు)కు డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది.
కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్‌ల ప్రకారం అందించబడనందున, సదరు నోటీసు(లు)ను ప్రత్యామ్నాయ సేవా విధానం అనగా వార్తాపత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(లు)కు అందజేయడమైనది.

రుణఖాతా వివరాలు	హామీగా పెట్టిన ఆస్తులు
రుణగ్రహీత(లు) పేరు: 1) రియాజ్ జ్యువెల్లరీస్ (రుణగ్రహీత) 2) రహీం షేక్ (సహ-రుణగ్రహీత & ఎంఎంపి; తనఖాదారు) 3) తహీరున్నీసా షేక్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 29/8/2022, రుణఖాతా సంఖ్య: USFBVJWLOAN 000005004686 రుణ మొత్తం: రూ.30,72,085.00/- ఎన్‌పీఏ తేదీ:02/11/2023 డిమాండ్ నోటీసు తేదీ: 06/11/2023 (పంపింది: 07/11/2023) డిమాండ్ నోటీసులో మొత్తం : రూ.30,87,951.73 (03/11/2023 నాటికి) మరియు వడ్డీ & ఏఎంపి; ఇతర ఛార్జీలు	ఈ కింది సరిహద్దుల పరిధిలో సర్వే నం.56/1, డి.నం.10-335/4, 10వ బ్లాక్, గుర్రాల చావడి, చిలకలూరిపేట టౌన్ నందు 48.4 చదరపు గజాల విస్తీర్ణపు నివాసిత స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: (విక్రయ ఒప్పందం ప్రకారం): ఉత్తరం: బజార్-19.3 అ॥లు, దక్షిణం: షేక్ సాహెదాబీ ఉమ్మడి గోడ-19.3 అ॥లు, తూర్పు: సయ్యద్ కాలేషా స్థలం-22.7 అ॥లు, పడమర: దస్తావేజుదారు స్థలం-22.7 అ॥లు.

పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, చట్టంలోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనంలోకి తీసుకోవడానికి దిగువ సంతకందారు బద్ధులవుతారు. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఇక్కడ సూచించిన ఏదైనా హామీగా పెట్టిన ఆస్తి యొక్క విక్రయం, లీజు లేదా మరోవిధంగా వ్యవహరించడం లేదా బదిలీ చేయడం నుండి మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి. ఈ నిబంధన యొక్క ఏదైనా ఉల్లంఘన చట్టం ప్రకారం నేరం మరియు శిక్షార్హమైనది. డిమాండ్ నోటీసు నకలు ఈ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంది. రుణగ్రహీతలు (లు) కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం దారు నుంచి దానిని సేకరించవచ్చు.

ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్
తేదీ:02.12.2023

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

మాక్లయింట్లు అయిన 1)మంచికంటి సుబ్బారావుగారి కుమారుడు వెంకట సత్యనారాయణ,2) మంచికంటి వెంకట సత్యనారాయణ గారి కుమారుడు వేణుగోపాల్ గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మాక్లయింట్లు ఇరువురు మంగళగిరి పట్టణ కాపురస్తురాలు మొగల్‌చిన్న మొహమ్మద్ ఖాశిం @ మొగలిచిన్న మోహనరావు గారి భార్య మొగల్ బిబి @ మొగలి కమలామోహన్‌రావు గారు ఆమె పిల్లలు వ్రాసుకున్న భాగ పంపిణీ దస్తావేజు నెం.3981/2017 ద్వారా మరియు ఆమె కుమార్తె వ్రాసిన హక్కు విడుదల దస్తావేజు నెం.1017/2019 ద్వారా మొగల్ కమలామోహన్ గారికి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి హక్కుదారులై వున్నారు. ఆమె సదరు ఆస్తి విక్రయ ఏర్పాటు చేయగా మాక్లయింట్లు కొనుగోలు చేయుటకు అగ్రిమెంటు చేసుకున్నారు. ఇట్టి స్థితిలో కమలామోహన్‌రావు గారు సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజు నెం.2604/1988 మొదటి పేజి పోయినదని తెలియజేసినారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఏవిధమైన క్లెయిములు వున్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజులలోగా లిఖితపూర్వకంగా మమ్ములను గాని, మాక్లయింట్లకు గాని తెలపగలరు. గడువు తీరిన పిదప వచ్చిన అభ్యంతరములు పరిశీలించబడవు.
షెడ్యూలు:గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥ వారి యిలాకా, మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ యేరియాలో చేరిన మంగళగిరి రెవిన్యూ గ్రామం తాలూకు డి.నెం.205 దాఖలా మంగళగిరి మున్సిపల్ 6వ వార్డు,డోరు నెం.5-710 సమీపములో గల చ.గ.250లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:తూర్పు:బజారు.అ.37.0లు, దక్షిణం: నా తాలూకు మరియు మొగలి చంద్రకళ మోహన్‌రావు (ఫురఫ్)పట్నం చంద్రకళరామన్రావు,మొగలి శ్యామ్‌మోహనరావు మొగలి బాబు మోహన్రావు, మొగలి షామా మోహన్రావు, మొగలి ఉషా మోహన్రావు(ఫురఫ్) సయ్యద్ ఉషాబీ గార్ల ఆస్తి. అ.60లు, పడమర:రేఖా సాంబయ్య గారి ఆస్తిహద్దు, అ.38.0లు, ఉత్తరం: గోలి సాంబయ్య వగైరాల ఆస్తిహద్దు.అ.60లు.

ఉప్పుగ్రాలు బాపిరెడ్డి, ఇ. గోవరలక్ష్మి, ఈమని అశోక్ రెడ్డి, జి. కుమారస్వామి, యల్. నాగమణి, అడ్వకేట్స్
హెడ్ పోస్టాఫీసు ఎదురు, మంగళగిరి, సెల్: 9247768630

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఎడ్ల బండలాగు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో వేం చేసియున్న శ్రీహరిహర బాలనాగేంద్రస్వామి 33వ వార్షిక మహోత్సవాలు పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పందెములను ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధర్మవరం విచ్చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జూనియర్ విభాగంలోని ఎడ్ల బండలాగు పోటీలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. తొలత పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని చైతన్య రథంపై ఊరేగించి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.లక్ష్మీ వెంకటరెడ్డి, కోమ్మారెడ్డి చలమారెడ్డి, ఎంపీటీసీ అరిగెల గోవిందమ్మ ఏడుకొండలు, ఎంపీపీ సునీత సాయి శంకర్, జడ్పీటీసీ ఎస్.యల్లమంద, యార్డు చైర్మన్ గోపాల్, సొసైటీ చైర్మన్ కె.రాంమోహనరావు, కటకం చినవెంకటయ్య, తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య, జాస్తి రామూర్తి, జానికీ రామ్, రహంతుల్లా, కొత్త వెంకటేశ్వర్లు, కటకం శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఆటలతోనే ఆరోగ్యవంతమైన జీవితం

విశాలాంధ్ర-ఈపూరు : విద్యార్థి జీవితంలో విద్య కంటే ముందు ఆరోగ్యం ఎంతో ముఖ్యమైందని, ఆటలతోనే ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తోందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నందు బీపీఈడి ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న మన భంజన్ నాయక్, ప్రతీక్ కుమార్ సింగ్ దేవ్‌లు నవంబర్ 29, 30వ తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలలో విన్నర్స్‌గా నిలిచారని, వీరు డిసెంబర్ మాసంలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి..అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని, అన్నారు. క్రీడాకారుడు స్నేహ పూరిత వాతావరణంలో పోటీల్లో ఆడాలని, క్రీడాకారులు క్రమ శిక్షణతో మెలగాలని సూచించారు. గెలుపు, ఓటములను రెండింటినీ సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులు క్రీడల్లో సత్తా చాటాలని, ఎంచుకున్న క్రీడలో ప్రతిభచాటి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం విజేతలైన క్రీడాకారులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం. దాసు, చెల్లి అరవిందులు అభినందించారు.

3న రజక కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర- రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో గల శ్రీ బాలత్రిపుర సుంద రీసమేత శంకరస్వామి దేవస్థాన ఆవరణలో ఈ నెల 3న రజక కార్తీక వన సమారాధన తృతీయ వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయని రజక సంఘం మండల నాయకులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రజక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు, రజక సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజక వర్గ నాయకులు పాల్గొంటారని అన్నారు.

బలవర్ధక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-దుర్గి : బలవర్ధక ఆహారం తీసు కున్నట్లైతే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా నవోదయ నోడల్ ఆఫీసర్, మండల స్పెషలాఫీసర్. కె.సంజీవరావు బాలికలకు సూచించారు. స్పెషలాఫీసర్ డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఓబులేసునిపల్లె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఈ నెల 15వ తేదీ నుంచి ప్రతి సచివాలయం పరిధిలో జరిగే ఆడుదాం-ఆంధ్ర క్రీడోత్సవాలకు సంబంధించి ఓబులేసునిపల్లె కోట సైదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం పరిశీలించారు. అనంతరం బాలికలతో మమేకమై ముచ్చడించారు. బంగారు తల్లి కార్డులు తీసుకున్నారా అని బాలికలను అడిగి, ఆ కార్డు వలన ఉపాయోగాలు ఏమిటి అని అడిగారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి. గుప్తా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ జలగం నరసింహారావు, సెక్రటరీ వెంకటేష్, మున్నీర్, ఉపాధ్యాయులు కనకరాజు ఉన్నారు.

మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో మహిళా సమైక్య మొదటి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రతిపాడు నియోజకవర్గ అధ్యక్షురాలు పెనుమాక రమాదేవి మహాత్మ జ్యోతిరావు పూలేకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళల కోసం వారి సమస్యల మీద నిరంతరంగా పోరాడుతానని, వారికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ మహిళా సమైక్య కార్యదర్శి ఎం. ప్రియాంక, మండల కార్యదర్శి బి. క్రాంతి, సీపీఐ నియోజవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి ఎం.అంకమ్మరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్.వీరాంజనేయులు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కుంచాల అంకమ్మరావు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ: డిసెంబర్ 1 రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని వైసిపి మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. తాడికొండ నాలుగో సచివాలయంలో శుక్రవారం వైఏపీ నీడ్ జగన్ కార్యక్రమం జరిగింది. జెండా ఆవిష్కరణ చేశారు. పథకాల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు.

పోలింగ్ కేంద్రాల్లో నేడు, రేపు ప్రత్యేక శిబిరాలు

విశాలాంధ్ర-దుర్గి : ఓటర్ల జాబితాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు, అవకతవకలు లోపాలను గుర్తిస్తే వాటిపై అభ్యంతరాలు సమర్పించ వచ్చునని మండల ఓటర్ల నమోదు అధికారి, మండల తహశీల్దార్. జి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన ఓటర్ల జాబితాలోని క్లెయిమ్స్, అభ్యంతరాలుపై బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు)తో సమావేశం నిర్వహించారు. కె ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సంబంధిత బూత్ స్థాయి అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితాతో అందుబాటులో ఉంటారన్నారు.

ఓటమి భయంతో టీడీపీ ఓట్లు తొలగిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

- అధికారిని ప్రశ్నిస్తే కులాన్ని ఆపాదించడం దుర్మార్గం
- 6000 ఓట్లు తొలగించేందుకు నోటీసులు
- రాజకీయ లబ్ధి కోసం వైసీపీ హైడ్రామా
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బిఎల్‌ఓలను, ఎన్నికల అధికారులను ఒత్తిళ్లకు గురిచేసి టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఎల్‌వోలను, అధికారులను ఎమ్మెల్యే బొల్లా తన ఇంటికి, కళ్యాణ మండపానికి పిలిపించుకొని తమకు అనుకూలంగా పనిచేయకపోతే బదిలీ చేయిస్తానని బెదిరిస్తూ టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించి, దొంగ ఓట్లు చేర్చేందుకు పాల్పడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో స్థానికంగా నివాసముంటున్న సుమారు 6000 మందికి ఓట్లు తొలగించేందుకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. తాము పక్కా ఆధారాలతో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్‌లో తేటిని కలిసి ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. డబల్ ఎంట్రీలు, దొంగ ఓట్లు ఓట్ల జాబితాలో నుంచి తొలగించాలని ఫారం-7 ద్వారా మూడు నెలల క్రితం దరఖాస్తులు చేసిన బిఎల్వోలు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్థానికంగా ఉంటున్న టిడిపి సానుభూతి పరుల ఓట్లు తొలగించేందుకు వైసిపి నాయకులు ఫారం-7 దరఖాస్తు చేస్తే విచారణ లేకుండానే వెంటనే తొలగించడం చట్ట విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఓట్ల తొలగింపుకు 5 దరఖాస్తులు మించి పెట్టకూడదని నిబంధన ఉన్నప్పటికీ వైసీపీ నాయకులు వందల సంఖ్యలో ఫారం-7 దరఖాస్తు చేస్తుంటే చర్యలు తీసుకోకుండా అధికారులు వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్పష్టం చేశారు. బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో సర్పంచ్ మహిళా చిన్న వీరయ్య వ్యక్తి పేరు పై 350 ఓట్లు తొలగించేందుకు ఫారం -7 దరఖాస్తు చేశారని ఆధారాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పటాన్ అయుబ్ ఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, మీసాల మురళీకృష్ణ యాదవ్, హనుమా నాయక్ పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛను ఇవ్వాలి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ మండలం కొండ క్రింద ఉప్పరపాలెం గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఇప్పుడు ఇస్తున్న వృద్ధా పెన్షన్, వితంతు పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ రూ.2,750 సరిపోవ ట్లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. వికలాంగులకు రూ.3000 సరిపోవట్లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా షుగరు, బీపీ మొదలగు మందులు తెచ్చుకోవడానికి వీరు ఇబ్బందులు పడుతున్నారని, వీరికిస్తున్న సామాజిక పెన్షన్ వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్ రూ.6000కు పెంచాలని వికలాంగులు పెన్షన్ రూ.7000కు పెంచాలని ప్రజల చేత అర్జీలు పెట్టించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, వృద్ధాప్యం వితంతు ఒంటరి మహిళ వికలాంగులు కమిటీ నాయకులు తిరుమల దుర్గమ్మ, తిరుమల పిచ్చమ్మ, తిరుమల కోటమ్మ, ఎద్దు అనువమ్మ, తిరుమల జీవరత్నమ్మ, నల్లబోతు అంజమ్మ, గొర్రెల గోవిందమ్మ, తిరుమల దిబ్బమ్మ, తిరుమల పాపులమ్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలి

బాధిత కుటుంబానికి రూ.50వేలు అందజేసిన జీవీ

విశాలాంధ్ర వినుకొండ : గత 12 రోజుల క్రితం వినుకొండ పట్టణంలోని రెడ్డి నగర్లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు రిషిత, పావన, శ్రీ హర్షితలు దాబాపై ఆడుకుంటుండగా మెయిన్ లైన్ కరెంటు తీగలు తగిలి షాక్తో శరీరం కాలి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుక్రవారం పరామర్శించారు. చిన్నారుల వైద్యం కోసం 50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ ఎల్లనూరి నాగరాజు పిల్లలు ఇంటిపై ఆడుకుంటున్న సమయంలో విద్యుత్తు షాక్‌కు గురై శరీరం కాలి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, విద్యుత్తు శాఖ నిర్లక్ష్యం ఆ పేద కుటుంబాన్ని విషాదంలోకి నెట్టివేసిందని అన్నారు. విద్యుత్ షాక్‌తో చిన్నారులు తీవ్రంగా గాయపడటానికి కారణం విద్యుత్తు శాఖ నిర్లక్ష్యమేనని, ఎందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్తు షాక్‌తో శరీరమంతా కాలిపోయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారులను కాపాడేందుకు మానవతాదృక్పథంతో అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా టిడిపి నాయకులు గంగినేని చంద్రశేఖర్, సోమేపల్లి బ్రహ్మయ్య, మేదరమెట్ల అనీలు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట నియోజకవర్గ శాలివాహన, కుమ్మర ప్రజాపతి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ ఆదివారం పట్టణంలోని విజ్ఞాన విహార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘ నియో జకవర్గ అధ్యక్షుడు నిడమా నురు హనుమంతరావు తెలిపారు. శుక్రవారం నరస రావుపేట సెంటర్‌లో ఉన్న సంఘ కార్యాలయంలో సంఘ నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా క్రమం తప్పకుండా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్సీ, ఏపీ కుమ్మరి, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర శ్రీనివాస్, ఏపీ కుమ్మర, శాలివాహన సంఘ కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, తాడికొండ సీఐ గన్నవరపు శ్రీనివాస్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

బీఎల్వోలు ఏరోజుకారోజే క్లైమ్స్ పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బిఎల్ఓలు తమకు రోజువారీ అందే క్లైమ్స్ ఏరోజుకారోజే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెండింగ్ క్లైమ్స్ 2 రోజుల్లో పరిష్కరించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలతో ఎన్నికల విధులు, శని, ఆదివారాల్లో జరిగే స్పెషల్ క్యాంపెయిన్ డేస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బిఎల్ఓలు తమకు క్షేత్ర స్థాయిలో అందే వివిధ ఫారాలను ఏరోజుకారోజు పరిష్కారం చేయాలని, క్లైమ్స్ పై ఎన్నికల విభాగం రోజువారీ నివేదిక ఇవ్వాలని సూపరిండెంట్లను ఆదేశించారు. ఇప్పటికి ఏమైనా పెండింగ్ ఉంటే వాటిని 2 రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన ఓటర్ల లిస్టు భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రధానంగా నూతన ఓట్ల దరఖాస్తులను మరింత అప్రమత్తంగా పరిశీలన చేయాలని, అవసరమైతే సూపర్వైజరి అధికారులను క్షేత్ర స్థాయి పరిశీలనకు తీసుకెళ్లాలన్నారు. రాజకీయ పార్టీల నుండి అందిన ఫిర్యాదులని బిఎల్ఓ రిమార్క్స్ ద్వారా పరిష్కారం చేయాలన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో యువత క్రియాశీలకంగా పనిచేయాలని వేద నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ మామిడి మాలతీ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ కి మందు లేదని నివారణే మార్గమన్నరు. హెచ్ ఐ వి.ఎయిడ్స్ రోగులను అంటుకున్న మాత్రాన సంభవించడం జరగదన్నారు.

మంగళగిరి కృష్ణుడి గుడి వివాదం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరానగర్‌లో కృష్ణుడు గుడి నిర్మాణం ప్రతిపాదన వివాదానికి దారితీసింది. ఒక సామా జిక వర్గానికి చెందిన ప్రతి నిధులు కృష్ణుడి గుడి నిర్మాణ విషయ ంలో పట్టుబట్టగా దీనికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మద్దతు తెలిపారు. మున్సిపాలిటీకి చెందిన స్థలంలో కృష్ణుడి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్కే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని వ్యతిరేకిస్తూ మాజీ కౌన్సిలర్ మునగపాటి వెంకటేశ్వరరావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిలిపివేయాలంటూ కోర్టు స్టే ఇచ్చినట్లు తెలిసింది. దీంతో నగరపాలక సంస్థ అధికారులు సైతం కృష్ణుడి గుడి నిర్మాణాన్ని ఆపి ఫెన్సింగ్ వేశారు. ఈ పరిణామాలు స్థానికంగా ఉత్కంఠ భరిత వాతావరణాన్ని రేకెత్తించాయి. ఎమ్మెల్యే ఆర్కే దీనిపై ఎలా స్పందిస్తారు అన్నది చర్చనీయాంశంగా మారింది. యాదవ సామాజిక వర్గం నేతలు మాట్లాడుతూ ఇందిరానగర్‌లో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సహృదయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగింది. యాదవ సామాజిక వర్గానికి కూడా అన్ని సామాజిక వర్గాలతో పాటు కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని ఎమ్మెల్యే ఆర్కే మాట ఇచ్చారు. పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కృష్ణుడి గుడి ప్రతిపాదన తేవడం వలన మీ సొంత నిధులతో గుడి కట్టుకోవాలని సూచించారు. గత 12 సంవత్సరాల క్రితం నిరుపయోగంగా పడి ఉన్న బావిని వివిధ కారణాల చేత బావిలో దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నిరుపయోగంగా ఉండటం వల్ల మున్సిపాలిటీ వారు బావిని మూసి వేయించారు. ఆ స్థలములో కృష్ణుడి గుడి నిర్మాణం సొంత డబ్బులతో నిర్మాణం చేసుకుంటుంటే, మాజీ వార్డు కౌన్సిలర్ మునగపాటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి అడ్డుపడుతూ యాదవ సామాజిక వర్గానికి వ్యతిరేకంగా గుడి కట్టుకోనివ్వకుండా అడ్డుపడుతున్నారని. అంతేకాక మా మీద కేసులు పెడుతూ మమ్ములను భయాందోళనకు గురి చేస్తున్నాడని. యాదవ సామాజిక వర్గ నేతలు ఆవేదన చెందుతున్నారు. మంగళగిరిలో యాదవ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు గాని, కృష్ణుడి గుడి గాని కట్టుకునే అర్హతలు లేవా అని వారు వాపోతున్నారు.

ఏరియా హాస్పిటల్‌కి జాతీయ స్థాయి గుర్తింపు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక ఏరియా హాస్పిటల్‌కు నేషనల్ అసెస్‌మెంట్ ముస్కాన్ ప్రోగ్రామ్ క్రింద క్వాలిటీ కంట్రోల్ మీద అవార్డు అందుకోవటం జరిగిందని జిల్లా హాస్పిటల్స్ సమన్వయ అధికారి బీవీ రంగారావు శుక్రవారం తెలిపారు. సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ పల్నాడు జిల్లాలోని ఎంతో అభివృద్ధి చెందిన హాస్పిటల్‌గా రూపొందుతుందని, చక్కటి కమిటీ సభ్యులు ఉండటంవల్ల నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని కొనియాడారు. ముస్కాన్ సర్టిఫికెట్ వచ్చినందుకు సత్తెనపల్లి ఏరియా హాస్పటల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లల వార్డు, నవజాతి పిల్లల వార్డు క్వాలిటీ కంట్రోల్‌ను పరీక్షించిన కేంద్ర బృందం సంతృప్తి చెందటంతో ఈ సర్టిఫికెట్ అందజేశారని, చిన్నపిల్లల వార్డును కార్పొరేట్ స్థాయికి మించి సౌకర్యాలు కల్పించామని డాక్టర్లు, స్టాఫ్ నర్సులు అందరూ ఒక టీం వర్క్ చేయడం వల్ల ఇది సాధ్యమైందని, ఎంతో క్లిష్టతరమైన ఈ సర్టిఫికెట్ అందటం ఆనందకరమని, అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ ఉండటం మాకు పెద్ద అదృష్టంగా భావిస్తున్నాను తెలియజేశారు. హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్‌కి ఒక అరుదైన అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రేమ, డాక్టర్ శోభారాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, ఎంబీఎస్సీ కౌన్సిలర్ రంగనాయక్, పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-మాచర్ల: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గౌడ కాలనీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. న్యాయవాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంటువ్యాధులో ఒకటైన ఎయిడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్.ఐ.వి వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. అయితే వ్యాధిగ్రస్తులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. వారికి ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తూ, అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు.

నవ్యాంధ్ర సాహితీ వైతాళికుడు గురజాడ



విశాలాంధ్ర, తెనాలి : నవ్యాంధ్ర సాహితీ రంగంలో నవ శకోదయానికి నడుంకట్టి నాంది వాక్యం పలికిన మహో న్నత కవి గురజాడ వెంకట అప్పారవని వక్తలు ఆయనకు నివాళులు అర్పించారు. తెనాలి, గాంధీ నగర్‌లో బొల్లిముంత శివ రామకృష్ణ ఫౌండేషన్ హాలులో అభ్యుదయ కళాసమితి తెనాలి ఆధ్వర్యంలో గురజాడ 108వ జయంతి కార్యక్రమం జరిగింది. సభకు రంగిశెట్టి రమేష్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప కవి గురజాడ అన్నారు. తెలుగు కవిత్వంలో నవయుగ కర్తృత్వం కలిసిన వాడు తెలుగు కథానికకు ఆదిపురుషుడు సరికొత్త సాహిత్య విప్లవాన్ని సృష్టించిన నవయుగ వైతాళికుడు గురజాడ అన్నారు. ఆయన 1862 సెప్టెంబర్ 22వ తేదీన విశాఖ జిల్లా, యలమంచిలి తాలూకా రాయవరంలో వెంకట రామదాసు- కౌసల్యమ్మ దంపతులకు జన్మించారని చెప్పారు. ఇస్కఫ్ జిల్లా నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ గురజాడ చక్కని వాడుక బాషలో సరళమైన భాషాభావాలతో ముత్యాల స్వరాలు రచించారని తెలుగు కవితా లోకంలో సంచలనం సృష్టించారన్నారు. గురజాడ అడుగుజాడల్లో నేటి బాలబాలికలు పయనించాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. స్త్రీ ఉన్నతికి సాహిత్యాన్ని సాధనంగా ప్రయోగించాలని చెప్పారు. గురజాడ రచనల్లోని స్త్రీ పాత్రలపై నేటి రచయితలకు చక్కని అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రొఫెసర్ బి.లలితానంద ప్రసాద్ మాట్లాడుతూ గురజాడ కన్యాశుల్కం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ తదితర రచనలను కవిత్వంలోని మాధుర్యాన్ని వివరించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకాన్ని, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ నృత్యనాటికను అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలుచోట్ల ప్రదర్శించామని, భవిష్యత్తులో ఆయన రచనలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజా చైతన్యం కోసం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాగమణి, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, విజయలక్ష్మి, విజయదుర్గ, పద్మజ తదితరులు పాల్గొన్నారు. సభానంతరం బాలికలు పుత్తడిబొమ్మ పూర్ణమ్మ నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. బాలలు పుత్తడిబొమ్మ పూర్ణమ్మ గేయరూపకం ప్రదర్శించారు.

సంక్షేమాభివృద్ధే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

- కత్తెర సురేష్‌కుమార్

విశాలాంధ్ర- ఫిరంగి పురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమాభివృద్ధే వైఎస్సార్ సీపీ ముఖ్య లక్ష్యమని తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. ఏపికి జగనే ఎందుకు కావాలి (వైఏపి నీడ్స్ జగన్) కార్య క్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వేమవరం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్‌కుమార్ ముందుగా గ్రామంలో జరిగిన వివిధ అభివృద్ధి పనుల వ్యయ వివరాల బోర్డును సురేష్‌కుమార్ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ మోస పూరితమైన మాటలతో ప్రజలను ఓట్లను ఆర్జించే విధానం టిడిపికే దక్కుతుందని విమర్శించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కత్తిరేణమ్మ, గ్రామ సర్పంచ్ మున్నంగి శివకుమారి, వైస్ ప్రెసిడెంట్ జమ్మీ జయపాల్, ఇవోపిఆర్డి,ఎం.ఎస్ఎల్‌కుమారి, రామ్మోహన్‌రెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, తుపాకుల కృష్ణ, కంబాల రామారావు, బూత్ కమిటీ మండల కన్వీనర్ షేక్. బాజీ, రఫి, సెక్రటరి మూర్తి, ప్రకాశరావు, కోటిరెడ్డి, చల్లా నర్సిరెడ్డి, మందాళ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ బుకీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యువకుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న క్రికెట్ బుకీలుపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం నాయకులు ఎం.బ్రహ్మయ్య, వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అంబేద్కదర్ భవన్ ప్రాంగణంలో పీడీఎం గుంటూరు జిల్లా కన్వీనర్ డి.సుధాకర్‌తో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. పీడీఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రికెట్ మాయలోపడి యువకులందరూ ఆస్తులు కోల్పోయి రోడ్డున పడి బుకిల ఒత్తిడితో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది యువకులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు కూలీ సంఘం నాయకులు ఎం బ్రహ్మయ్య మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ వెనక కొంతమంది ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు అండదండలు ఉన్న నేపధ్యంలో క్రికెట్ బెట్టింగ్ దారులు రెచ్చిపోతున్నారని స్పష్టంచేశారు. ఇటువంటి నేపధ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెట్టింగ్‌ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణలో గంటా ప్రభుదాస్, వి.ముత్తయ్య, డి. సుధాకర్, కోట నాయక్, మీగడ జాన్‌బాబు, మంచాల జోసెఫ్ తదితరులు ఉన్నారు.

జ్యువెలరీ ఆభరణాల ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సి.కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలర్స్ స్థానిక క్యాపిటల్ హెూటల్‌లో డిసెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు ప్రత్యేకమైన ఆభరణాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఆభరణాల ప్రదర్శనను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ సతీమణి పూర్ణిమ ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నందు వెండిపై 2శాతం, బంగారం పై 4శాతం, డైమండ్స్ పై 6శాతం 18.69 లక్షలు విలువైన డైమండ్స్ మీద 9శాతం తగ్గింపు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వజ్రాలతో పాటుగా, సిట్రెన్, ముత్యాలు, అమేథిస్, కెంపులు వంటి అరుదైన రత్నాలతో అలంకారమైన డిజైన్లతో చక్కదనం, సృజనాత్మకతతో రూపొందించిన అద్భుతమైన చిక్ ఆభరణాలతో అద్భుతమైన రీతిలో ఉండే ఆభరణాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. గుంటూరు నగర ప్రజలందరూ ఈ ఆభరణాల ప్రదర్శన సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు బీసీ కుల జనగణన, రాజకీయ భవిష్యత్‌పై రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీన స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ కుల జనగణన, రాజకీయ భవిష్యత్తుపై కార్యాచరణకై బీసీ కులాల సంఘ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక చుట్టుగుంటలోని ఆ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం చేస్తున్నారని, రాష్ట్రంలో బీసీ మహిళా, యువతపై హత్యలు, అత్యాచారాలు, జాబ్ క్యాలెండర్ తదితర విషయాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘం నాయకులు , బీసీ నాయకులు, యువత పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారెపల్లి మహేష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బీసీ నాయకులు ముప్పానా వెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగం అధ్యక్షులు కొల్లికొండ సుబ్రహ్మణ్యం, గుంటూరు నగర అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వలయంలో సాగర్ డ్యాం

కుడికాలువ రెండు గేట్ల నుంచి నీటి విడుదల

విశాలాంధ్ర-విజయపురిసౌత్: నాగార్జునసాగర్ డ్యాం పై ఆంధ్ర, తెలంగాణ పోలీసు భద్రతా బలగాలు రెండు రోజులుగా డ్యాం పై మోహరించి ఉన్నాయి. ఏపి పోలీస్ పహారా నడుమ కుడి కాలువ నుంచి రెండు గేట్ల ద్వారా 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 500 మంది ఏపి పోలీస్ బలగాలతో సాగర్ డ్యాం పైకి వచ్చి డ్యామ్ భద్రతా సిబ్బంది ని దౌర్జన్యం చేసి కుడి కాల్వ ఐదవ గేటు నుంచి కృష్ణ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నీటిని వదిలారంటూ, తెలంగాణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం తో ఏపీ ఇరిగేషన్, పోలీస్ అధికారులపై 447,427 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇరు రాష్ట్రల భారీ పోలీస్ దళాల మోహరింపు తో సాగర్ ప్రాజెక్ట్ వద్ద ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

రూ.10లక్షలు వ్యయంతో కాలువ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆదేశాలు మేరకు 10వార్డు గాంధీబొమ్మ సెంటర్ సుద్దపల్లి డొంక నందు సుమారు రూ.10 లక్షలు వ్యయంతో కాలువ పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నూరిఫాతిమా శుక్రవారం శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర ప్రజలు చూసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సీఎంగా మరోసారి అవకాశం కల్పించాలన్న భానవతో ఉన్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ మీరవాలి, వైసీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, కోటా సత్యం, సాంబశివరావు ఉన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య
- కర్లపాలెంలో ఘనంగా ఏఐటీయూసీ మండల మహాసభ

కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో మహాప్రదర్శన

జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్

ప్రదర్శనలో పాల్గొన్న రిక్షా కార్మికులు

సభలో మాట్లాడుతున్న ఎస్. వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర - కర్లపాలెం : కార్మిక హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని పరిశ్రమలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య తెలిపారు. కర్లపాలెంలో శుక్రవారం ఏఐటీయూసీ మండల ప్రథమ మహాసభ శుక్రవారం ఘనంగా జరిగింది. కర్లపాలెం ఐలాండ్ సెంటర్ నుంచి పాతచేపల మార్కెట్ నుంచి పాత ఆసుపత్రి మీదగా పెద్దింటమ్మ ఆలయ ప్రాంగణంలోని కామ్రేడ్ శవనం శ్రీరామరెడ్డి మాస్టారు సభా ప్రాంగణం వరకు విప్లవ గీతాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రానికి ముందు నుండి అనేక పరిశ్రమలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న సందర్భంలో ఆనాటి స్వాతంత్ర ఉద్యమ నాయకులు ఆధ్వర్యంలో భారతదేశంలో తొలి కార్మిక సంఘంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 1920వ సంవత్సరంలో అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఆవిర్భవించిందన్నారు.వ్యవస్థాపక అధ్యక్షులుగా కామ్రేడ్ లాలా లజపతిరాయ్ సారధ్యంలో లక్షలాది మంది కార్మికులను సంఘటిత పరచి గనులలో కర్మాగారాలలో పరిశ్రమలలో ఉన్న సమస్యల సాధన కొరకు అనేక ఉద్యమాలు జరిపి కార్మిక హక్కులను సాధించారన్నారు. సమ సమాజ నిర్మాణం కొరకు బానిస బ్రతుకుల నిర్మూలన కొరకు శ్రమజీవులకు అండగా ఏఐటీయూసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. వీటి ఫలితంగానే చేనేత సవరణ చట్టం,ఫ్యాక్టరీల చట్టం,కాంట్రాక్ట్ లేబర్ చట్టం,ఎనిమిది గంటల పని దినములు పనికి తగిన వేతన చట్టం,అనేక ప్రయోజనాలతో పాటు కార్మిక సంక్షేమ బోర్డులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు.అనేక పోరాటాల ఫలితంగా కార్మిక వర్గం సాధించుకున్న 44 చట్టాలను నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వాటిని నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలగజేసిందన్నారు.అసంఘటిత కార్మికులు వర్గానికి చెందవలసిన కోట్లాది రూపాయలు దారి మళ్లించి కార్మిక ప్రయోజనాల కొరకు ఏర్పడిన సంక్షేమ బోర్డులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులు, చేతివృత్తులు, ఆటో రవాణా రంగ కార్మికులు, ఉపాధి లేక లక్షలాది మంది కార్మికుల బ్రతుకులు భారంగా మారాయన్నారు. హమాలీ కార్మికులు పని భద్రత లేకపోవడం రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ కార్మికులు ఆయాలకు అంగన్వాడీలకు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు నెలలు తరబడి జీతాలు పెండింగ్‌లో పెట్టడం ఎంటనీ ప్రభుత్వాలను ప్రశ్నించారు.

ఐటీయూసీ కర్లపాలెం మండలం నూతనంగా 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేశామని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల విల్సన్ తెలిపారు. ఏఐటియుసి మండలం అధ్యక్షులుగా షేక్ జిలాని,ప్రధాన కార్యదర్శిగా మల్లెల రవి కుమార్‌లను నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,బి.కే.ఎం.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది భాగ్య శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు షేక్ కరీముల్లా, నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షుడు సన్నమూరి శ్రీనివాసరావు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్‌లు, సీపీఐ సీనియర్ నాయ కులు మేడా వెంకట్రావు, యారం బాబురావు, మండలం రిక్షా కార్మికులు,అంగన్వాడీలు,ఆటో రంగం కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు,ఎలక్ట్రీషన్స్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లి కూతురు మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్డు ప్రమా దంలో తల్లి కూతురు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆరుంబాక గ్రామంలో చోటుచేసుకుంది. క్రిస్మస్ నెల కావడంతో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు జరిగే ప్రార్థనలో పాల్గొనేందుకు ఏమినేనివారి పాలెంకు చెందిన కర్ర విజయ కుమారి (45) కర్ర ఆశ్రిత పావని (22) చర్చికి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయాన్నే నడక చేస్తున్న గ్రామస్తులు గమనించి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో హుటాహుటిని వారిని స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన వాహనంపై విచారణ చేపట్టారు.మృతులను పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై.సురేష్ తెలిపారు.

డ్రోన్‌తో భూముల రీసర్వే

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవినివారిపాలెం పంచాయితీలో రెవిన్యూ వ్యవసాయ భూములను డ్రోన్ ద్వారా రీసర్వే చేసే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న భూరక్ష సమగ్ర సర్వే క్రింద భూముల రీసర్వే కొరకు డ్రోన్‌ను ఉపయోగించి సర్వేను కావూరివారిపాలెం గ్రామం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావూరి యాదలరెడ్డి,మేడిబోయిన రత్నారెడ్డి,ఐసీటీడీ జనరల్ సెక్రటరీ కోటి రవి, రైతులు,అధికారులు,ఎస్.ఓ.ఐలు, గ్రామ సర్వేయర్లు ఎం.కిరణ్,ఎస్.కె నయూర్,ఎస్.కె.భాను,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైకాపా నాయకులు అన్నారు. స్థానిక శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి,వైకాపా ఇంచార్జి కరణం వెంకటేష్‌ల ఆదేశాల మేరకు మండలంలోని దేవాంగపురి-2,గాంధీనగర్ సచివాలయంల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసోది అంకాలరెడ్డి,బుర్ల సాంబశివరావు, రాజ్‌కుమార్, ధనుంజయ, నారాయణ,మురళీ కృష్ణ,వేంకట సుబ్బారావు,దివి జయరాం,తేళ్ల రాంబాబు,సురేంద్ర,శీలం వెంకటేశ్వరమ్మ,వాలంటీర్లు, వైకాపా కార్యకర్తలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఊరు వాడ ప్రజా చైతన్య సదస్సు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. తెదేపా,జనసేనల సంయుక్త ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ఊరు వాడ ప్రజా చైతన్య సదస్సును పట్టణంలోని ఒకటవ వార్డులో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి,కరపత్రాలను పంపిణీ చేస్తూ తెదేపా మ్యానిఫెస్టోలో ఇచ్చిన పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో కటారిపాలెం,రామచంద్రాపురం గ్రామస్థులు కొండయ్యను, యువనాయకులు ఎం.గౌరీ అమర్‌నాథ్‌ను కలసి తమ మద్దతు తెలిపారు.రానున్నది తెదేపా ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,తెదేపా,జనసేన కార్యకర్తలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వార్డు సెక్రటరీల పనిభారాన్ని తగ్గించండి

విశాలాంధ్ర - చీరాల : ఆంధ్రప్రదేశ్ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి, పని భారం తగ్గించాలని ఆవుల కళ్యాణి అన్నారు. శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో హెల్త్ సెక్రెటరీల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ విలేఖరుల సమావేశం నిర్వహించారు. హెల్త్ సెక్రటరీలు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా హెల్త్ సెక్రటరీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని కోరుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు.ప్రభుత్వం హెల్త్ సెక్రటరీలకు ఆన్లైన్ యాప్‌లు తగ్గించి,పనిభారం తగ్గించాలన్నారు. బయోమెట్రిక్ మినహాయింపు ఇవ్వాలని,యూనిఫామ్ అలవెన్సులు హెల్త్ సెక్రటరీలకు ఇవ్వాలన్నారు.హెల్త్ సెక్రటరీలను గ్రేడ్ 3నుంచి గ్రేడ్ 2గా మార్పు చేస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ సెక్రటరీలు యు.నీరజ, ఎస్. హరిత, బి.అమల,జి. రమాదేవి,బి.శోభాదేవి,ఎం.సునీత,జె.కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర -పర్చూరు : ఎయిడ్స్ నివారణపై అవగాహన ఉండాలని ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ గురు మహేశ్వర్ రెడ్డి తెలిపారు.స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి బారిన పడకుండా లైంగిక సంభందాలను ఇతరులతో ఉండకూడదని, తగు జాగ్రత్తలు తీసుకొని పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే వ్యాధి నివారణ అవుతుందని తెలిపారు.న్యాయమూర్తి ప్రశాంతి మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితుల పట్ల సమాజం గౌరవ్రతంగా చూడాలని ప్రేమ అనురాగాలను ప్రదర్శించాలని తెలిపారు. వైద్యులు సునీత, సింధు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా ఉన్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ విజయవాడలో డిసెంబర్ 10వ తేదీన ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభ జయప్రదం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు,ఏపీజేఏసీ జిల్లా చైర్మన్ సి.హెచ్ సురేష్ బాబు పిలుపునిచ్చారు.జిల్లా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ పి.సుమన్ ప్రధాన కార్యదర్శి టి.శాంత కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బాపట్ల కలెక్టరేట్ పాత స్పందన హాల్లో మహాసభ పోస్టర్ గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు మాట్లాడుతూ ఏపీజేఏసీ అమరావతికి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి అసోసియేషన్‌ను సమస్థాగతంగా బలపరుచుటలో భాగంగా కొత్త జిల్లాలతో కలిపి 26 జిల్లాల్లో అసోసియేషన్ జిల్లా శాఖలను ఏర్పాటు చేశామన్నారు.డిసెంబర్ 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే మహాసభ వేదికపై రాష్ట్ర కమిటీ ఆవిర్భావంతో పాటు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రతినిధులు ఆహ్వానించి వారి ద్వారా రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర పరిష్కరించే విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను తెలిపేందుకు వేలాదిమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మహాసభకు తరలిరావాలని అల్లం సురేష్ బాబు పిలుపునిచ్చారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉనికిని కాపాడుకునేందుకు భావితరాలకు బాసటగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యతను చాటుతూ అందరూ మహాసభకు విచ్చేసి విజయవంతం చేయాలని సురేష్ బాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగులు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్,జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శకుంతల,హేమలత అమరయ్య,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అద్దంకి పట్టణ అభివృద్ధి

విశాలాంధ్ర-అద్దంకి : ప్రణాళికాబద్ధంగా అద్దంకి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరచనున్నట్లు శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య తెలిపారు. అద్దంకి మునిపాలిటీ పరిధిలో జరుగుతున్న, చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను కృష్ణచైతన్య శుక్రవారం అధికారులతో కలసి పరిశీలించారు. రూ 6కోట్ల వ్యయంతో జరుగుతున్న ఊరచెరువు అభివృద్ధి పనులను, రూ 3కోట్ల 60లక్షల టిటిడి నిధులతో నూతనంగా నిర్మాణం జరుగుతున్న కాకానిపాలెంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్‌నిర్మాణ అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ.10 కోట్ల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న రేణింగవరం రోడ్డు నుంచి ఎన్ఎస్‌పి కెనాల్ మీదుగా మీనాక్షి రెస్టారెంట్ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులను, కాకానిపాలెం మండపం నుంచి నార్కెట్‌పల్లి హైవేరోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులను, నర్రావారిపాలెం శ్మశానవాటికను, నర్రావారిపాలెంలో ఉన్న విలేజ్ హెల్త్ సెంటర్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకునేందుకు అధికారులతో కలసి కృష్ణచైతన్య పర్యటించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకులు బాచిన చెంచుగరటయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్, ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ దేసు పద్మేష్,వైస్ చైర్మన్-2 కన్నెబోయిన అనంతలక్ష్మీ, కమీషనర్ శ్రీనివాసులు, వైసీపీ పట్టణ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్, జ్యోతి హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం : కోన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు.మండలంలోని గోకరాజు నల్లిబోయనవారిపాలెం గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోన రఘుపతి హాజరయ్యారు.తొలుత వైసీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల లబ్దిదారుల సంఖ్య,ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన నగదు వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవనం శేషమాంబ,ఈవోపీఆర్డీ పద్మజ పంచాయతీ కార్యదర్శి వసుంధర,మండల కన్వీనర్ లీలా శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దొబ్బకుటి మాధవరావు,దేవేందర్ రాజు,కోమలి గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, యనమల కోటేశ్వరరావు సీతయ్యజి,వైఎస్ఆర్సిపి నాయకులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచేలా సీఎం పాలన

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రజల గుండెల్లో నిలిచేలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రఘుపతి అన్నారు. ఏట్రవారిపాలెంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నరసాయ పాలెం హరిజనవాడలో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను కోన రఘుపతి ప్రారంభించారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ ముఖ్య ఉద్దేశం అన్నారు.తొలుత వైసిపి జెండాను ఆవిష్కరించి అనంతరం సచివాలయ పరిధిలోని సంక్షేమ పథకాల లబ్దిదారుల సంఖ్య ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన నగదు వివరాల డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొంతిబోయిన సీతారామరెడ్డి కర్లపాలెం మండలం కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు గణపవరం మాజీ సర్పంచ్ కత్తి దానియేలు,చీరాల సీతారామరెడ్డి మార్పు బెనర్జీ,మందపాటి పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగనన్న రావాలి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే మళ్ళీ జగనన్న రావాలని చీరాల పట్టణ-1 వైస్సార్సీపీ అధ్యక్షుడు కొంద్రు బాబ్జి అన్నారు.చీరాల 7వ వార్డ్ సచివాలయ పరిధిలో జగనన్నే మరలా ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,3వ వార్డ్ కౌన్సిలర్ యానాదిరావు,జేసియస్ మండల కన్వీనర్ కోలా శివకృష్ణ,22వ వార్డ్ ఇంచార్జ్ షేక్ సుభాని,వైస్సార్సీపీ నాయకులు తలకాయల సుధీర్,బట్టు పోతురాజు,తేళ్ళ రాంబాబు,దుడ్డు సైమన్,జాన్ మార్క్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగార్జున,హెల్త్ సూపర్వైజర్ మురళి పిలుపునిచ్చారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కూచినపూడి పీ.హెచ్.సీ పరిధిలోని కూచినపూడి గ్రామంలో ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.సురక్షితమైన పద్ధతుల్లో మాత్రమే లైంగిక సంపర్కం చేయాలని,అక్రమ పద్ధతుల్లో లైంగిక సంపర్కం చేయకూడదని చెప్పారు. ఎయిడ్స్‌పై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హే.పీ సీహెచ్ఓ,ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మీ ఓటు మీ భవిష్యత్తు పై శుక్రవారం చెరుకుపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని చెరుకుపల్లి తహసిల్దార్ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. నీ ఓటు నీ భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.గుళ్ళపల్లి ఎన్నారై కళాశాల విద్యార్థిని,విద్యార్థులతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఎన్నారై కళాశాల నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకుని తిరిగి అంబేద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీ కొనసాగింది. తహసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.

నిజాయితీగా సేవ చేస్తా..ఆశీర్వదించండి : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : నిజాయితీగా నీతివంతమైన సేవ చేస్తూ అవినీతి రహిత పాలన అందిస్తానని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే నా బాట,భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రువారం పట్టణంలోని 8వ వార్డు బృందావనం కాలనీలో చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి,తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ నిజాయితీగా మీ అందరికీ సేవ చేయడానికి, మీ అన్నదమ్ముడిలా మీ కుటుంబంలో ఒకడిలా మీ సమస్యలను నెరవేర్చే పనిలో నేను ముందు ఉంటానని హామీ ఇస్తున్నానన్నారు. చంద్రబాబునాయుడు పేద ప్రజల భవిష్యత్తుకి గ్యారెంటీ ఇస్తూ కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు ఒక్కొక్కరికి తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు అందజేసి ఆర్థికంగా ఎదగాలని చంద్రబాబునాయుడు గొప్ప పథకాలను ఆవిష్కృతం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు,ఫరీద్ మస్తాన్, కొల్లూరి వెంకట్రావు,నక్కల వెంకటస్వామి, తిరుమల శెట్టి శ్రీనివాసరావు,ధార అశోక్, హనుమాన్‌జి, దమ్మాలపాటి రాఘవేంద్రరావు, వీరాంజనేయులు,సంజయ్ గాంధీ, వెంకటేష్,ఏసోబు, కిరణ్, దుర్గారావు, వెంకటేష్,సాంబయ్య,మర్రిపల్లి నాగరాజు,రుక్మిణి,రమాదేవి,నవనీతం, కాలేషా, మహమ్మద్ ఖాన్, సరోజినీ, రాంబాబు, జీవన్, చిన్నపాటి హైమావతి, రజిని, న్యామా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలిని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ దేబోరా తెలిపారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్ గురుకులం ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమంలో రాజ్ దేబోరా పాల్గొన్నారు. భారత రాజ్యాంగ పీఠిక విశిష్టత అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు,సర్టిఫికెట్లు అందజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ వి.భగవాన్ దాస్ మాట్లాడుతూ రాజ్యాంగం సమానత్వాన్ని చాటుతుందని ఆడపిల్లలు మగ పిల్లలు అని భేదం చదువులలో ఉన్నత స్థానాలను ఉద్యోగాలను అధిరోహించడంలో లేదని తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ బాలల హక్కులు,చదువులు, గ్రామీణ ప్రాంతాల్లో పేద దళిత గిరిజన,వేస్ట్ పిక్కర్లు సంక్షేమం కోసం డి.బి.ఆర్.సి పనిచేస్తుందని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాలలంతా నిలవాలని తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలన్నారు. విద్యార్థినిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన కలిగి సమాజంలో రుగ్మతలకు చెడు పోకడలకు వ్యతిరేకంగా నిలవాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కె.భవానీ దేవి విద్యార్థులచే భారత రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లూర్దు మేరీ,పాఠశాల సిబ్బంది జయలక్ష్మి, లీల,డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు గుదే రాజారావు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.మనోజ్ కుమార్, బి.ఆర్య తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 22న జరిగిన దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు యద్దనపూడి ఎస్సై వి.నాగశ్రీను తెలిపారు.యద్దనపూడి గ్రామానికి చెందిన పరుచూరి వేణుబాబు ఇంటిలో వెంకటేశ్వర స్వామి గుడిలో జరిగిన దొంగతనము కేసులో నేరస్తుడిని యనమదల సెంటర్‌లోఅరెస్టు చేసి, పర్చూరు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - చీరాల : దండుబాట 33/11కేవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైకుంఠపురం, విఠల్ నగర్, ఉజిలిపేట,జయంతిపేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని టౌన్ విద్యుత్ డి.ఈ.ఈ టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఘంటసాల జయంతి మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : ఘంటసాల సాంస్కృతిక చైతన్యం నేడు సామాజిక అవసరమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఘంటసాల 101వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక,సీనియర్ సిటీజన్స్, జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చీరాలలోని ఘంటసాల విగ్రహం వద్ద జయంతి మాసోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి సంగీత ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయుడు ఘంటసాల అన్నారు. ఘంటసాల చైతన్య గీతాలు నేటి యువతకి స్ఫూర్తి అని సామాజిక మార్పుకోసం ఘంటసాల కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో గాదె హరి హరరావు,ఏ.నాగ విరాభద్రాచారి, పల్లపోలు నాగ మనోహర్ లోహియా, చైతన్య కుమార్,రమేష్,హరిప్రసాద్, నెరేళ్ల పార్థసారధి, నూర్,రెహమాన్, చినబాబు, బాజి షరీఫ్,నిర్మలమ్మ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ముస్లింల జీవితాలు చీకటిమయం

విశాలాంధ్ర - కర్లపాలెం : వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీల జీవితాలు చీకటిమయం చేశారని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం పేరలి గ్రామానికి చెందిన సుమారు 29 మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైసీపీ ప్రభుత్వంపైన ఆసహనంతో తెదేపా విధివిధానాలు నచ్చి వేగేశన నరేంద్రవర్మ జనసేన నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు చేయని తప్పుకు అక్రమ కేసు బనాయించి 52 రోజులు జైల్లో పెట్టారన్నారు.మచ్చలేని చంద్రబాబుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ నేటి నుంచి ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని కోరుకుంటున్నామన్నారు. పేరలి గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు పార్టీలో చేరడం శుభ పరిణామని, వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు చేసింది ఏమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి అవినీతి చేసి ఎంత సంపాదించారో బాపట్ల ప్రజలు అందరికి తెలుసు అన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న గాదె మధు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని దుండిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మాజీ జడ్పిటిసి మరుప్రోలు శివారెడ్డి పెద్దమ్మ కీర్తిశేషులు మరుప్రోలు వీర్లంకమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎన్నికల విజయవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో జరగనున్న సాధారణ ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక బాపట్ల ఏ.జి.కాలేజీ ఆడిటో రియంలో సెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలీసు ఆఫీసర్లలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే జిల్లాలో సెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలీసు ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. సెక్టార్ ఆఫీసర్లు మరియు సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు ఇచ్చిన హ్యాండ్ బుక్స్‌ను పూర్తిగా చదవాలన్నారు.10 నుండి 12 పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ ఆఫీసర్లు ఒక సెక్టార్ పోలీస్ ఆఫీసర్లును నియమించారన్నారు. సెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలిస్ ఆఫీసర్లు పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీలు చేయాలని ఆయన చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్.పి మహేష్,జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, ఇ.ఆర్.ఓలు రవీంద్ర, సరోజిని, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

శ్రీ అంకమ్మతల్లి దేవాలయం
అనమనమూరు (గ్రా), కొరిశపాడు (మం.), ప్రకాశంజిల్లా
e-Procurement Tender
NIT NO.TTD-62021 (31)/59/2022-EE VI SEC Dt: 29-10-2022
దేవాలయ గర్భాలయం మరియు అర్ధమండపం పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
- ధర్మకర్త